క్లుప్తంగా

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల తనిఖీ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

బనగానపల్లె రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, స్థానిక తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని వెలుగు, హౌసింగ్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు తనిఖీ చేశారు. పోలింగ్ ప్రక్రియపై ఆరా తీశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల సంఖ్య తదితర వివరాలను ఆర్‌ఓ కామేశ్వరరావును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

సంజామల: అవాంఛనీయ సంఘటలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కోవెలకుంట్ల సర్కిల్ సీఐ జయచంద్ర హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రం సంజామల పీఎస్‌లో ఏర్పాటు చేసిన రాజకీయ నాయకులు, కార్యకర్తలతో ఎస్‌ఐ రమేష్ రెడ్డితో కలిసి సీఐ సమావేశమయ్యారు. సీఐ మాట్లాడుతూ ఎలాంటి గొడవలు, అల్లర్లు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఓటర్లను బయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవానలి సూచించారు.

నేడు ఎమ్మెల్యే కాటసాని ఎన్నికల ప్రచారం

అవుకు: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహిస్తున్నట్లు జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఉదయం లింగంబోడు, గోకులదిన్నె, వేములపాడు, అన్నవరం, గుండ్లశింగవరం, సాయంత్రం రామాపురం, చెర్లోపల్లె, సంగపట్నం గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటిస్తారన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు ప్రారంభం

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె నియోజకవర్గ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో మొత్తం పోస్టల్ ఓట్లు 2,858 మంది ఓటర్లు ఉండగా మొదటి రోజు 985 మంది ఓటర్ల తమ పోస్టల్ ఓటును సద్వినియోగం చేసుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు తెలిపారు.

డోన్ టౌన్ : పట్టణంలోని జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలకు ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడు రోజులు పాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పక్రియ కొనసాగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహేశ్వరరెడ్డి తెలిపారు. మొదటి రోజు 1,040 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన సంజీవరెడ్డి

బేతంచెర్ల: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గెలుపు కోసం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతోపాటు ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు సోమవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని ముద్దవరంలో మంత్రి బుగ్గన సోదరుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త బుగ్గన సంజీవరెడ్డి ప్రచారం నిర్వహించగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆర్ ఎస్ రంగాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామమహేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రాజు, ఎంపీటీసీ నాగ శేషు, ఆర్ కొత్తపల్లె, ఆర్ బుక్కాపురం గ్రామాల్లో మంత్రి బుగ్గన అల్లుడు అనిరుద్దీన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరక్టర్ ముర్తుజావలీ, ఎంపీటీసీ మునేశ్వర్‌రెడ్డి, నాయకులు గూని నాగరాజు, బలరాముడు, రమణ ప్రచారం నిర్వహించారు. అంబాపురంలో మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ గ్రామ నాయకులు బాలీశ్వర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, యాదగిరి వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, పురుషోత్తంరెడ్డి, రామచంద్రారెడ్డి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. హెచ్ కొట్టాలలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి, సర్పంచ్ వెంకటలక్షమ్మ, ఎంపీటీసీ రత్నమ్మ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మద్దిలేటి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, మాజీ చైర్మన్లు లక్ష్మిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు కుమార్ రెడ్డి, తిరుమలేశ్వర్‌రెడ్డి, దివాకర్, రవి, ఎల్లయ్య పాల్గొన్నారు.

అసత్యారోపణలు సహించం

డోన్ : మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై సాయిశ్రీ విద్యా సంస్థల అధినేత మర్రి రమణ చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్,కాపు బలిజ సంఘం అధక్షులు నాగిరెడ్డి,పట్టణ వైఎస్సార్‌సీపీ అధక్షులు కురుకుంద హరి, నాయకులు దినేష్‌గౌడ్,చంద్రలు అన్నారు. సోమవారం రాత్రి మంత్రి స్వగృహంలో వారు మాట్లాడుతూ మర్రి రమణ భూఆక్రమణలను మంత్రి తొలగించినందుకు వెర్రి రమణగా మారాడరన్నారు. పాత ప్రభుత్వ ఆసుపత్రికి రూ.3 కోట్ల మంజూరైతే ఆ నిధులను మంత్రి దుర్వినియోగం చేసాడనడం మర్రి రమణ వివేకానికి నిదర్శనం అన్నారు. మంత్రిపై ఇష్టారాజ్యంగా ఆరోపణలు చేస్తే గుండుగీయించాల్సి వస్తుందని హెచ్చరించారు.

చంద్ర బాబుకే భరోసా లేదు!

- 75 ఏళ్లలో బాబు ప్రజలకేమి భరోసా ఇస్తారో?
- సూపర్ సిక్స్ పథకాలు ఓ బూటకం
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ రూరల్ : టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలు, కుతంత్రాల మయమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విమర్శించారు. 75ఏళ్ల చంద్రబాబుకే భరోసా లేదని, ఇక ప్రజలకేమి భరసా ఇస్తారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. బాబు ప్రచారంలో చూపిస్తున్న సూపర్ సిక్స్ పథకాల పాంప్లేట్స్ ఉగ్గాని, బజ్జీ తినడానికి పనికోస్తాయి తప్పా, ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడవన్నారు. మండల పరిధిలోని కొత్తకోట, దేవరబండ గ్రామాలలో సోమవారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు బుగ్గనకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులుపట్టి తిలకందిద్ది స్వాగతించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో మంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు బస్ పాస్‌లు ఇవ్వడంతోనే ఆర్‌టీసీ నష్టాలలో ఉందన్న బాబు... ఇప్పుడేమో మహిళలకు ఉచిత బస్సు పాస్‌లు ఇస్తానని చెప్పుతుండటం సిగ్గు చేటన్నారు. గతంలో గ్యాస్ సబ్సిడీపై ఇవ్వని ఆయన ఇప్పుడు ఉచితంగా ఇస్తామంటూ మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండు నెలలో డోన్ నియోజవర్గంలో ప్రతి ఇంటికీ గోరుకల్లు నుంచి నీరు అందిస్తున్నామని తెలిపారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి కోరారు.

చీకటి ఒప్పదం కుదుర్చుకుని మంత్రి అయ్యిందెవరూ?

రాష్ట్ర విభజన సమయంలో నిరసనలు చేపట్టకుండా చీకటి ఒప్పందం కుదుర్చుకుని కేంద్ర సహాయ మంత్రి అయిన టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి సిగ్గులేకుండా నీతి, నిజాయితీ గురించి మాట్లాడుతున్నారని మంత్రి బుగ్గన ఎద్దేవా చేశారు. సొంత గ్రామానికి రోడ్డు వేసుకోలేని కోట్ల...నేను అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఇన్నేళ్లు ఎక్కడికెళ్లారని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ సోమేష్‌యాదవ్, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, కొత్తకోట, దేవరబండ సర్పంచ్‌లు చంద్రన్నయాదవ్, పద్మావతి, ఎంపీటీసీ మహేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి, సర్వోత్తంరెడ్డి, రామకృష్ణ, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, నాగరాజు, వేణుగోపాల్‌రెడ్డి, రామకృష్ణ, గురు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బుగ్గన విస్తృత ప్రచారం

డోన్ : వైఎస్సార్‌సీపీ డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సోమవారం పట్టణ పరిధిలోని కొండపేట, చిగురుమానుపేట ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నకేశవయ్యగౌడ్, కౌన్సిలర్లు టమటం లక్ష్మి, సుకన్య, రైల్వే నాగేంద్ర, దినేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి ఇంటింటి ప్రచారం చేశారు. ఇందియాజ్ వీధి, సీపీఐ వీధి, మసీదు, పిండిజిన్ను వీధి, సుందర్‌సింగ్ కాలనీలలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు మంత్రికి మంగళహారతులు పట్టి తిలకందిద్ది స్వాగతించారు. యువకులు మంత్రిని గజమాలతో సత్కరించారు. తనతో పాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి ప్రజలను కోరారు. మంత్రి బుగ్గన విజయాన్ని కాంక్షిస్తూ డాక్టర్ సుందర్‌సింగ్ కాలనీలో ప్రార్థనలు నిర్వహించారు.



మంత్రిని గజమాలతో సత్కరిస్తున్న యువకులు

వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు





మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన గుమ్మకొండ టీడీపీ నాయకులు, డాక్టర్ సుందర్‌సింగ్ కాలనీవాసులు

డోన్ : వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం మండలంలోని గుమ్మకొండకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్న హనుమన్న ఆధ్వర్యంలో తలారి లింగడు, సుకాలి, మాదులు, బజారి, సురేంద్ర, నారాయణ, చిన్నరంగడు, కర్రెమద్దన్న గారి మాదులు, శేఖర్, తలారి సురేంద్ర, రామానాయుడు, చిన్నరామాంజులు, రమేష్, సురేష్, గార్లదిన్నె వెంకటేశ్వర్లు, షేక్ మాసుం వలి తదితరులు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

- పట్టణంలోని సుందర్‌సింగ్ కాలనీకి చెందిన రత్నాలు బాబు ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు 10 కుటుంబాలు మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి.
- ప్యాపిలి మండలం ఎన్.రాచెర్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి.
- వైఎస్సార్‌సీపీ ధర్మవరం గ్రామ నాయకుడు తిమ్మారెడ్డి, గొల్ల శ్రీను, శ్రీరాములు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టీడీపీని వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి.



ఎన్.రాచెర్ల టీడీపీ కార్యకర్తలు



ధర్మవరం టీడీపీ కార్యకర్తలు



మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రజకులు



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న కొత్తకోట టీడీపీ నాయకులు

డోన్ : పట్టణంలోని తారకరామనగర్, ఇంద్రానగర్ చెందిన 50 రజక కుటుంబాలు సోమవారం టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. నాయకులు కొట్రాయి సుంకన్న, కో ఆప్షన్ సభ్యులు కుమ్మరి రాజు ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులు హుస్సేనప్ప, కంబాలపాడు రాముడు, వెంకటేష్, లక్ష్మన్న, వెంకటరాముడు, ఓబులేసు, చిన్నోడు, రాజు, రాముడుతో పాటు మరో 40 కుటుంబాల సభ్యులకు మంత్రి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

డోన్ రూరల్ : మండల పరిధిలోని కొత్తకోట గ్రామానికి చెందిన 60కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. సోమవారం మంత్రి బుగ్గన గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ చంద్రన్నయాదవ్ ఆధ్వర్యంలో మంత్రి బుగ్గన సమక్షంలో 60 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో బోయ రామాంజినేయులు, గంగాధర్‌యాదవ్, రమేష్‌యాదవ్, నాగరాజుయాదవ్, దస్తగిరి, మంగళి రామచంద్రుడు, హిమామ్‌సాహెబ్, మహబూబ్‌భాష బోయ కృష్ణ, రాముడు, మధు, పరశురాముడు, బోయ సోమశేఖర్‌తోపాటు 50కుటుంబాలు సభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాఘవరెడ్డి, వి.సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని మహిళను అభ్యర్థిస్తున్న కాటసాని ప్రసాదరెడ్డి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని జయమ్మ



నాగిశెట్టిపల్లెలో ప్రచారం చేస్తున్న కాటసాని ప్రసాదరెడ్డి, ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి

బనగానపల్లె : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేత కాటసాని ప్రసాదరెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని భానుముక్కల, అవుకుమెట్ట బిల్డింగ్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పోలూరు కృష్ణ, వెంకటసుబ్బయ్య, నీలి శ్రీనివాసులు, కె వెంకట్రామిరెడ్డి, అబ్దుల్‌సత్తార్, అమీర్‌హుస్సేన్, విఘ్నేశ్వరుడు, హుస్సేన్‌బాషా, షేక్షావలి, పుల్లయ్యగౌడ్, శివప్రసాద్, పుల్లారెడ్డి, జయసింహారెడ్డి, వేను, భారతి, మాలీబాషా, సాగర్ పాల్గొన్నారు.

బనగానపల్లె : పట్టణంలోని సిండికెట్ బ్యాంకు, జుమ్మామసీద్, పాతబస్టాండ్, దాసరివీధి, రంగరాజుపేట, పంచ్‌కమాన్ మసీద్ ఏరియాల్లో సోమవారం కాటసాని జయమ్మ ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఖాతున్‌బీ, వైఎస్సార్‌సీపీ నాయకులు మాబుసా, తిరుపాల్ గౌడ్, హుస్సేన్‌సా,శ్రీను,తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మనందరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మండల పరిధిలోని నాగిశెట్టిపల్లెలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, అంకిరెడ్డిపల్లెలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కేపీ రామ్మోహన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, నాగిశెట్టిపల్లె సర్పంచ్ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, నాయకులు సత్తిగారి రామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పుల్లయ్య, పేరం ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సోమవారం మండల పరిధిలోని కలుగొట్ల, రేవనూరు, వల్లంపాడు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కత్తి సుబ్బయ్య, న్యాయవాది ఓబులేసు, శంకర్, పుల్లయ్య, లక్ష్మయ్య, పెద్దన్న, విజయ్‌కుమార్ తదితరులు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

అవుకు: మండల పరిధిలోని కాశిపురంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలిపించాలని కోరుతూ సోమవారం ఆ పార్టీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మే13న జరిగబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మనందరెడ్డికి ఓటువేసి భారీ మెజార్టీ అందించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు అయ్యపురెడ్డి, తిరుమలేష్ రెడ్డి, పార్థసారథిరెడి పాల్గొన్నారు.

అవుకు: మండల పరిధిలోని ఉప్పలపాడులో వైఎస్సార్‌సీపీ నేతలు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మనందరెడ్డిని గెలిపించాలని ప్రజలను వారు అభ్యర్థించారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

టీడీపీని వీడి 100 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన జంబులదిన్నె గ్రామస్తులు





కాటసాని జయమ్మ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కలుగొట్ల ప్రజలు, వైఎస్సార్‌సీపీలో చేరిన దేవనగర్ ప్రజలు

కోవెలకుంట్ల: మండలంలోని కలుగొట్ల గ్రామానికి చెందిన వంద కుటుంబాలు టీడీపీని వీడి సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నారా వెంకటేశ్వరరెడ్డి టంగుటూరి బాలసుబ్బయ్య, చాకలి వెంగన్న, బోయ తిరుపాలు, బాలకంబన్న, అమడాల విజయుడు, అమడాల ప్రసాదు, సుబ్బరాయుడు, బాలగుర్రప్ప, చిన్న సుబ్బరాయుడు, జంగటి శ్రీనివాసులు, జంగటి చిన్న సుబ్బరాయుడు, నడిపి సుబ్బరాయుడు, ఇరిగెదిన్నె బాలమద్దిలేటి, పెద్దసుబ్బయ్య, చిన్న వెంకటసుబ్బయ్య, జంబులయ్య, జిలానిబాషు, బాలప్పతోపాటు మరో 80 కుటుంబాల సభ్యులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు మేధాశ్రీరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన రోడ్ షో నిర్వహించారు. ప్రతి కుటుంబానికి మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. ఎంపీటీసీ అబ్దుల్ సత్తార్, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు మాచిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాచంరెడ్డి రాంభూపాల్‌రెడ్డి, రాజారెడ్డి, దాట్ల విజయసారథిరెడ్డి, గోపవరం రామేశ్వర్‌రెడ్డి, బూస భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు లక్ష్మినారాయణ, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పలుకూరుకు చెందిన 30 కుటుంబాలు...

బనగానపల్లె : మండలంలోని పలుకూరు, దేవనగర్‌కు చెందిన 30 కుటుంబాలు సోమవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, ఎస్‌వీఆర్ విద్యాసంస్థల అధినేత శనివారపు వెంకట్రామి రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పి రామాంజీ, డి బ్రహ్మయ్య, మంజుల సాలయ్య, మంజులసుబ్బయ్య, బండాలరాజు, వల్లపు పెద్దశేషు, పి చిన్నశేషు, సుబ్రహ్మణ్యం, గోనవరం పుల్లయ్య, డి యల్లయ్య, పి నాగరాజు, చల్లా శ్రీను, పి విజయశంకర్, అనిల్, గుండ్లశింగవరం సుబ్బరాయుడు, చల్లా తిరుపాల్,చల్లా రామాంజనేయులు, సంజీవ తదితర 30 కుటుంబాల సభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరారు.

కాపులపల్లె గ్రామస్తులు....

బనగానపల్లె రూరల్ : మండలంలోని కాపులపల్లె గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు సోమవారం ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మాబుసేన్, నన్నే మస్తాన్‌వలి తదితరులకు ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు కాపులపల్లె మహేష్, నన్నేషరీఫ్, నామాల నాగేశ్వరరావు, పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ ఉప సర్పంచ్

వైఎస్సార్‌సీపీలో చేరిన జంబులదిన్నె గ్రామస్తులు


బనగానపల్లె రూరల్ : మండలంలోని జంబులదిన్నెకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. శ్రీకాంత్, మహేంద్ర, సుధాకర్ తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువావేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో తమ్మడపల్లె సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణగిరి గ్రామస్తులు చేరిక...

మండలంలోని క్రిష్ణగిరి గ్రామం టీడీపీ మాజీ ఉప సర్పంచ్ తిమ్మారెడ్డితో పాటు మరో పది కుటుంబాలు ఆ పార్టీని వీడి సోమవారం ఎమ్మె ల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మాజీ ఉప సర్పంచ్ తిమ్మారెడ్డి, తిరుపాలు,యాగంటి, తిమ్మరాజు,కృష్ణయ్య, ప్రసాద్, బాలరాజు, మల్లి, ముత్యాలమ్మ, నాగలక్ష్మీ ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. నాయకులు మాధవరెడ్డి, ప్రసాద్, రమణయ్యగౌడ్, లక్ష్మయ్యగౌడ్, నాగేశ్వరరావు, మద్దయ్య పాల్గొన్నారు.

ప్రచారాన్ని మరింత వేగవంతం చేయాలి

కోవెలకుంట్ల: సార్వత్రిక ఎన్నికలు 13వ తేదీన జరగనున్న నేపథ్యంలో ప్రచారం వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబులరెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణ శివారులోని మహాలక్ష్మి ఫంక్షన్ హాలులో సోమవారం కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బూత్ కమిటీలతో సోమవారం నిర్వహించిన సమావేశంలో కాటసాని మాట్లాడారు. ప్రతి గడపకు వెళ్లి గడిచిన ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి ఓట్లు అభ్యర్థించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి పోచా శీలారెడ్డి, మాజీ సర్పంచ్ వాసగిరి సాయికృష్ణమూర్తి (లాయర్‌బాబు), యువనాయకుడు కర్రా తేజవర్ధన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ దిల్కా‌బాషా, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, ఏపీ ఎన్‌జీఓ సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, నాయకులు చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, సప్తగిరి నాగేశ్వరరెడ్డి, దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాటసాని ఓబుళరెడ్డి

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టాలని కోరుతూ సోమవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బేతంచెర్ల పట్టణంలో ఎన్నికల ప్రచారం విస్తృతం చేశారు. పట్టణంలోని బైటిపేట కాలనీల్లో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి, అల్లుడు అనిరుద్దీన్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే కౌన్సిలర్స్ చింతల నాగిరెడ్డి, షేక్ ముబీనా, హుసేన్‌బీ, శకుంతల, సుశీలమ్మ, అబీదా, నాగజ్యోతి, కోట్ల మధుసూదన్, ఇబ్రహీం, వైఎస్సార్‌సీపీ నాయకులు దస్తగిరి, పెద్దయ్య, సంధాని, మల్లిరెడ్డి, శేఖర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బేతంచెర్ల పట్టణంలో మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.



బేతంచెర్లలో ప్రచారం నిర్వహిస్తున్న అర్జున్ రెడ్డి

పేదల ఆర్థికాభివృద్ధే జగన్ లక్ష్యం



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె : పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం మండలంలోని రామక్రిష్ణాపురం, పలుకూరు జిల్లెల్ల తిమ్మాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే రోడ్డు షో నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలన సాగించారన్నారు. దళారి వ్యవస్థను రూపుమాపి ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో సీఎం వైఎస్ జగన్ సహకారంతో గత ఐదేళ్లలో రూ. 1,645 కోట్లను సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించగలిగామన్నారు. రామక్రిష్ణాపురం గ్రామంలో రూ.17.47 కోట్లను ప్రజలకు సంక్షేమ పథకల రూపంలో అందించడం జరిగిందన్నారు. మరో రూ.3.95 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఇంకా పలుకూరు, జిల్లెల్ల, తిమ్మాపురం గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, ఎస్ వెంకట్రామిరెడ్డి, దస్తగిరి రెడ్డి, అల్లె సురేష్, సర్పంచ్‌లు సుప్రజ, లక్ష్మీదేవి సుమలత, మండల ఉపాధ్యక్షులు ఎం లక్ష్మీదేవి, అల్లె సురేష్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, రమణారెడ్డి, బాల వెంకటయ్య, అల్లె వెంకట సుబ్బారెడ్డి, మాబు, తలారిసుబ్బరాయుడు, శంకర్‌రెడ్డి, శివరామిరెడ్డి, కె.భాస్కర్‌రెడ్డి, కె సుధాకర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, బాలతిమ్మయ్య, అవ్వా పాపిరెడ్డి, పెద్దపుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రజకుల సంక్షేమానికి పెద్దపీట

బనగానపల్లె రూరల్ : రజకుల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే స్థానిక స్వగృహంలో సోమవారం నిర్వహించిన రజకుల ఆత్మీయ సమావేశంలో కాటసాని మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ చేతి వృత్తిదారులను చేదోడు పథకం కింద ఆదుకున్నారని, వైఎస్సార్ చేయూత పథకంతో ఆర్థిక భరోసా కల్పించారన్నారు. కోవెలకుంట్ల పట్టణంలో రూ.30 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇంకా నిధులు మంజూరు చేసి సకల వసతులతో పూర్తి చేయిస్తామన్నారు. బనగానపల్లె పట్టణంలో రజకుల దోబీ ఘాట్ నిర్మించడం జరిగిందని, ఎన్నికలు పూర్తికాగనే 150 మంది రజక కుటుంబాల ఇంటి స్థలాలను పంపిణీ చేస్తామన్నారు. తనతోపాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం రజకులు ఎమ్మెల్యే కాటసానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, పెద్దన్న, నరసింహారెడ్డి, బాలరాజు, రజక సంఘం నాయకులు అల్వకొండ మద్దిలేటి, చాకలి సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, బాలరాజు, సుధాకర్, రామచంద్రుడు తదిరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి మద్దతు తెలుపుతున్న రజక సంఘస్తులు

ఎం.ఎండేకల్లులో 30 గేదెలు మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని ఎం,పేండేకల్లులో నేత జొన్న సొప్పను తినడంతో నాముకు గురై 30 బర్రెలు మృతి చెందాయి. మేతకెళ్లిన గేదెలు తిరిగి గ్రామం చేరుకునే లోపే అపస్మారక స్థితికి చేరుకొని మృతి చెందాయి. సమాచారం అందుకున్న వెటర్నరీ ఏడీ వసంతలక్ష్మీ, పశు వైద్యులు గేదెల మృతికి కారణాలు తెలసుకుని నష్టాన్ని అంచనా వేస్తున్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

డోన్, బనగానపల్లె

90100 55532 (డోన్)

99122 20581 (బనగానపల్లె)

Office mail : sakshiknladvt@gmail.com